ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.10.2024 మధ్యాహ్నం 1-10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ ప్రాజెక్టును అమలు చేయాలంటే ముందుగా బాధితులకు మూడు రెట్ల పరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయాలంటూ తెలంగాణ బీజేపీ తలు ఇందిరా పార్కు వద్ద చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష ఈ ఉదయం ముగిసింది.

3. మూసీ నది శుద్ధీకరణ అడ్డుకోవడమంటే హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు మరణ శాసనం రాయడమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

4. రాష్ట్రంలో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు.

**KTR**

మూసీ పరీవాహక ప్రాంతంలో కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని మూసీ శుద్ధి కార్యక్రమంలో భాగంగా 4 వేల కోట్ల రూపాయలతో మురుగునీటిని శుద్ధి చేసే వ్యవస్థలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. మూసీ ప్రాజెక్టును అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం ముందుగా పేదలకు , నిర్వాసితులకు మూడు రెట్ల పరిహారం , ఉద్యోగం, నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబర్ పేట నియోజక వర్గం పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలతో తారక రామారావు సమవేశమయ్యారు. (PTC HYD)

**BJP**

తెలంగాణ బీజేపీ నేతల రైతు హామీల సాధన దీక్ష ఈ ఉదయం ముగిసింది . ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల హామీలను అమలు చేయాలంటూ హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద దీక్ష చేపట్టిన నేతలకు బీజేపీ తెలంగాణ ఇన్ ఛార్జీ అభయ్ పాటిల్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా అభయ్ పాటిల్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయలేక పోయారని విమర్శించారు.

(ఎంఎస్ఎల్ )

**MLA RAJAGOPAL REDDY**

మూసీ నది శుద్దీకరణ అడ్డుకోవడమంటే హైదరాబాద్, రంగారెడ్డి,నల్లగొండ జిల్లాలకు మరణ శాసనం రాయడమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మూసీ విష రసాయనాలతో ఇప్పటికే ఇక్కడ పండే పంటలు , కాయగూరలను ఎవరూ కొనని పరిస్థితి వచ్చిందని ట్వీట్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన మూసీ నది శుద్దీకరణ పనులను అడ్డుకోవడం అత్యంత దారుణం అని అన్నారు.

(ట్వీట్)

**HYDERABAD - MOOSI**

మూసీ నది పై చాదర్ ఘాట్ , శంకర్ నగర్ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను అధికారులు కూల్చి వేస్తున్నారు. ఇప్పటికే ఆ నివాసాల్లో ఉంటున్న వారికి సైదాబాద్ , తదితర ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించి , వారిని కొత్త నివాసాలకు తరలించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఇళ్ల కూల్చివేత నేపథ్యంలో శంకర్ నగర్ లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు భారీగా మోహరించారు.

(పిటీసీ)

**HOLIDAYAS**

రేపటి నుండి తెలంగాణ లోని విద్యా సంస్థలకు దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఈనెల 14 వరకు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. కాగా ప్రైవేటు యాజమాన్యాలు సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

(డెస్క్)

**SPL STORY**

ఈ రోజు ప్రపంచమంతటా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. వయోవృద్ధుల రక్షణ , పోషణ కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో చట్టం చేసింది. ఈ మేరకు దేశంలోని ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటైంది. చట్టం పరిధిలో ట్రిబ్యునల్ కు అందిన ఫిర్యాదులను పరిశీలించి బాధిత వృద్ధులకు ఉచితంగా వారి బిడ్డల నుంచి రక్షణ , పోషణ కల్పించడం జరుగుతోంది. దేశంలో ఉన్న వయోవృద్ధుల్లో 14.3 శాతం మంది ఒంటరిగా జీవిస్తున్నారని ఒక సర్వే వెల్లడించింది. ఈ సంఖ్య పట్టణాల్లో 15 శాతం, గ్రామాల్లో 13.4 శాతంగా ఉంది. వృద్ధాప్యం అంటే నెరసిన జుట్టు , ఒడలిన శరీరం కాదు , తమ జీవితానుభవాలతో భవిష్యత్ తరాలకు దారులు చూపే మార్గదర్శకులు అని గుర్తించి వృద్ధులను గౌరవిద్దాం.

(ఎడిటర్)

**SIRCILLA - SENIOR CITIZENS**

వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని , రాజన్న సిరిసిల్ల జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి రాజం చెప్పారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కూడా వినూత్న కార్యక్రమాలు అమలు జరుపుతుందని వివరించారు.

బైట్....లక్ష్మిరాజం

(పిటీసీ)

**WANAPARTY - SWACHATHA**

వనపర్తి జిల్లాలోని వనపర్తి మండలంలో స్వచతా హీ సేవ కార్యక్రమం లో భాగంగా డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధులను పారద్రోలెందుకు ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి సుదర్శన్ ఆకాశవాణిని కి వివరించారు.

ఎంపీఓ సుదర్శన్ సౌండ్ బైట్

పిటిసి, వనపర్తి

**RANGAREDDY - COLLECTOR VISIT**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం లోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థుల వసతి గృహంలో కలెక్టర్ శశాంక రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి బోధన , వసతి తదితర సదుపాయాలపై ఆరా తీశారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన వసతి , మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని కోరారు.

(పిటీసీ)

**ASIFABAD - COLLECTOR VISIT**

ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా తో కలిసి గత రాత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు.

(పిటీసీ)

**BHADRADRI - COLLECTOR**

వానాకాలపు పంట కొనుగోలుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలుకు ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

(పిటీసీ)

RAINS

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్టు జారీ చేసింది. ఆదిలాబాద్ , నిర్మల్, కొమురంభీమ్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, సిద్దిపేట, హన్మకొండ , వరంగల్, మల్కాజిగిరి, భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

(ప్రెస్ నోట్)

**USMANSAGAR RESERVOIR**

ఉస్మాన్ సాగర్ (గండిపేట) జలాశయంలో భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. 1790 అడుగుల పూర్తి స్థాయినీటి మట్టానికి జలాశయం చేరుకుంది. దీంతో జల మండలి అధికారులు 6 గేట్లను 2 అడుగుల మేర ఎత్తి 1428 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇప్పటికే మూసీ నది పొంగి ప్రవహిస్తుంది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

(డెస్క్)

**BHADRADRI KOTHAGUDEM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 37 లక్షల రూపాయల విలువైన 137 కిలోల గంజాయిని ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి కర్ణాటక తరలిస్తుండగా

సమాచారం తెలుసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు భద్రాచలం కూనవరం ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద మాటు వేసి గంజాయిని పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గంజాయి తరలింపుతో సంబంధం ఉన్న ముంబాయికి చెందిన యూసఫ్ సహిద్ ఖాన్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.
(పిటీసీ)

**<u>ప్రమాదం</u>**

ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో గత అర్ధరాత్రి జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి సమీపంలో జాతీయ రహదారిపై ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడిన ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. బాధితులంతా ఆదిలాబాద్ టీచర్స్ కాలనీకి చెందినవారిగా గుర్తించారు. భైంసా నుంచి ఆదిలాబాద్ వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మరో ఘటనలో నల్గొండ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందారు. త్రిపురారం మండలం గుంటిపల్లి అన్నారం గ్రామానికి చెందిన మల్లికంటి దినేశ్, స్నేహితులతో కలిసి మోటారు సైకిల్ పై సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి వెళ్లి తిరిగి వెళ్తుండగా , చిలుకూరు మండలం వద్ద మిట్స్ కళాశాల వద్ద లారీని ఢీ కొనడంతో ముగ్గురూ అక్కడికక్కడే మృతి చెందారు.

పిటిసి, నల్గొండ/ఆదిలాబాద్